ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 09.01.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో ప్రవాస భారతీయుల పాత్ర ఎంతో ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ **UGC** విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ల నియామకంపై ఏర్పాటు చేసిన కొత్త నిబంధనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తమిళనాడు శాసనసభ ఈరోజు తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.
3. ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో నిన్న జరిగిన తొక్కిసలాటలో మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. ఆలాగే ఘటనకు బాధ్యులైన ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ, మరో ముగ్గురు అధికారులను బదిలీ చేస్తతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
4. ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవ పెరేడ్ ను తిలకించేందుకు పదివేల మందికి పైగా ప్రత్యేక అతిధులను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది.

------------------------------

**NEW PM-PRAVASI BHARATIYA DIVAS**

2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో ప్రవాస భారతీయుల

పాత్ర ఎంతో ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ఒడిశాలోని భువనేశ్వర్ లో 18వ ప్రభాస్ భారతీయ దివస్ ప్రారంభోత్సవ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధిలోనూ, భారతదేశ అభివృద్ధిలోనూ ప్రవాస భారతీయుల పాత్రను కొనియాడారు. ప్రవాస భారతీయులు ప్రపంచ రాయబారులుగా దేశానికి సేవ చేస్తున్నారని మోది ప్రశంసించారు. ప్రవాస భారతీయులు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో రాణిస్తు, భారతీయ విలువలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెస్తున్నారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ సామాజిక విలువలను ప్రవాస భారతీయులు పెంపొందించడం వల్ల గడచిన పది సంవత్సరాలలో ఎంతోమంది ప్రపంచ నేతలను కలిశానని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ.. మన జీవన విధానంలో ప్రజాస్వామ్యం ఒక ముఖ్య భాగమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి కేంద్ర, రాష్ట్రాలకు చెందిన, దేశ సంస్కృతిక వారసత్వానికి, ఆర్థిక అవకాశాలకు సంబంధించి వివిధ మంత్రిత్వ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లు, ప్రచార స్టాళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు ఎస్ జయశంకర్, jual ఓరమ్, ధర్మేంద్ర ప్రధాన్, అశ్విని వైష్ణవ్, ఒరిస్సా గవర్నర్ హరిబాబు కంభంపాటి, ముఖ్యమంత్రి మోహన్ చరన్ మాఝీ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ రేపు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

**NSD**

**------------------------**

**TN-UGC RESOLUTION**

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ **UGC** విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ల నియామకంపై ఏర్పాటు చేసిన కొత్త నిబంధనలను ఉపసంహరించుకోవాలని

డిమాండ్ చేస్తూ తమిళనాడు శాసనసభ ఈరోజు తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. యుజిసి రూపొందించిన ఈ ముసాయిదా వైస్ ఛాన్సలర్లను నియమించే త్రిసభ్య ఎంపిక కమిటీని ఏర్పాటు చేసే అధికారాలను చాన్సులర్లకు ఇస్తుంది. ఈ తీర్మానాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ శాసనసభలో ప్రస్తావిస్తూ ఇది రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను, ప్రజాస్వామ్య విధానాలను అతిక్రమించడమేనని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ తీర్మానాన్ని బిజెపి శాసనసభ పక్ష నేత నైనార్ నాగేంద్రన్ వ్యతిరేకించారు. ఈ సవరణపై స్పందించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా సమయం ఉందని, రాష్ట్ర బిజెపి తమ ఆందోళనను కేంద్రానికి తెలియజేస్తుందని అన్నారు. అనంతరం **AIADMK, PMK** పార్టీలతో సహా ప్రతిపక్ష పార్టీల మద్దతుతో ఈ తీర్మానం ఆమోదం పొందింది.

**NSD**

---------------------------------------

**PM GENOME INDIA PROJECT**

వివిధ ప్రపంచ సమస్యలకు పరిష్కారాలకు ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ జీవ సాంకేతిక విధానములో జీనోమ్ ఇండియా ప్రాజెక్ట్ ఒక గొప్ప మార్పును తీసుకువచ్చిందని న్యూఢిల్లీలో జరిగిన జెనోమిక్స్ ఇండియా ప్రాజెక్ట్ కాంక్లేవ్ లో వీడియో సందేశంలో ప్రధానమంత్రి పేర్కొన్నారు. బయో ఎకానమీ ద్వారా స్థిరమైన అభివృద్ధి జరుగుతుందని గడచిన పదేళ్లలో దేశంలో బయో ఎకాడమీ గణనీయంగా పెరిగిందని మోడీ అన్నారు.

**NSD**

----------------------------

**MP - NITIN GADKARI**

భారతదేశాన్ని శక్తి దిగుమతి దేశం నుంచి శక్తి ఎగుమతి దేశంగా మార్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మధ్యప్రదేశ్ లోని పీఠంపూర్ లో నేషనల్ ఆటోమోటివ్ టెస్ట్ ట్రక్ Natrax ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రత్యామ్నాయ శక్తి మార్గాలను ప్రచారం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం వివిధ ఆటోమొబైల్ కంపెనీలు భవిష్యత్తులో ఉదజనిని ఇంధనంగా వాడే దిశగా ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో ఆటోమొబైల్ రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఇప్పటివరకు ఈ రంగంలో 4.5 కోట్ల ఉద్యోగాలు కల్పించామని గడ్కరీ అన్నారు.

**NSD**

----------------------------

**GOYAL - ORGANIC FARMING**

మెరుగైన ఉపాధి, ఆదాయం పొందడానికి సేంద్రియ వ్యవసాయం ఒక శక్తివంతమైన మాధ్యమం అని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియుష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు ప్రోగ్రాం ఫర్ ఆర్గానిక్ ప్రొడక్షన్ ఎనిమిదవ సంచిక ప్రారంభోత్సవ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయం పెరిగిందని అన్నారు. ప్రస్తుతం సేంద్రియ ఉత్పత్తుల ఎగుమతి 6000 కోట్ల రూపాయలుగా ఉందని రానున్న మూడు సంవత్సరాలలో ఇది 20 వేల కోట్లకు రూపాయలకు పెరుగుతుందని మంత్రి అన్నారు.

**NSD**

----------------------------

**CHHATTISGARH-MAOISTS**

చత్తీస్ ఘడ్ సుఖమ జిల్లాలో ఈరోజు భద్రతా దళాలకు మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి. సుఖమా, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల వద్ద ఉన్న అడవి ప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టగా ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మరణించినట్లు సమాచారం. ఈ ఆపరేషన్ లో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు, కోబ్రా దళాలు పాల్గొన్నాయి.

**NSD**

------------------------

**MIZORAM - TRIBAL AFFAIRS**

మిజోరాంలో ఈశాన్య రాష్ట్రాల ప్రజల సత్వర అభివృద్ధి, వారి అవసరాలను తీర్చడం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి దుర్గా దాస్ uikey అన్నారు. ఐజ్వాల్ లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం గిరిజన సంఘాల సమగ్ర పురోగతి, అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలను స్థాపించి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు.

**NSD**

------------------------

**EX-GRATIA**

వైకుంఠ ఏకాదశి రోజు తిరుపతిలో ఉచిత దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రం వద్ద నిన్న జరిగిన తొక్కిసలాటలో మృతుల కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈరోజు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ - మంత్రులు వంగలపూడి అనిత, ఆనం

రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు, పార్థసారథితో కలిసి స్విమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. తొక్కిసలాటపై నారాయణవనం తహశీల్దార్ చేసిన ఫిర్యాదు మేరకు తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 194 కింద కేసు నమోదు చేశారు. తొక్కిసలాటకు సంబంధించి కుట్ర జరిగిందా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారని, ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత ప్రకటించారు. కాగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించారు. గాయపడిన భక్తులు చికిత్స పొందుతున్న ఆసుపత్రులను ఆయన సందర్శించారు. ఈ సంఘటనకు సంబందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి డీఎస్పీ రమణ కుమార్, గోశాల డైరెక్టర్ హరినాథ్ రెడ్డిలను సస్పెండ్ చేశారు. అలాగే జిల్లా సూపరింటెండెంట్, టీటీడీ జేఈవో, ప్రధాన భద్రతా అధికారులను బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు.

**DESK**

-----------------------------

**REPUBLIC DAY - GUEST**

ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవ పెరేడ్ ను తిలకించేందుకు పదివేల మందికి పైగా ప్రత్యేక అతిథులను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. వీరిలో సర్పంచులు, విపత్తు సహాయక సిబ్బంది, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నీటి కార్మికులు, చేనేత, హస్త కళల కళాకారులు, మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నవారు, మై భారత్ వాలంటీర్లు, ఈశాన్య రాష్ట్రాల అతిథులు, ఉత్తమ స్టార్టప్ లు ఉంటారు.

స్వయం సహాయక బృందాల ద్వారా ఉపాధి, ఆదాయం పొందేందుకు విశేషంగా కృషి చేస్తున్నవారు కూడా ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరవుతారని రక్షణ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. పారా ఒలంపిక్ కాంటింజెంట్ సభ్యులు, చెస్ ఒలంపియాడ్లలో పతకాలు గెలుచుకున్నవారు, బ్రిడ్జ్ ప్రపంచ ఆటలలో కాంస్య పతకం గెలుచుకున్న వారు, స్నూకర్ ప్రపంచ ఛాంపియన్షిప్ లో బంగారు పతకం గెలుచుకున్న వారిని ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు.

**NSD**

------------------------------

**CAS-NCC REPUBLIC DAY CAMP**

న్యూఢిల్లీలో ఎన్సిసి గణతంత్ర దినోత్సవ క్యాంప్ 2025 కు హాజరైన సైనిక బలగాల అధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది నేషనల్ క్యాడెట్ కార్ప్స్ **NCC** నిస్వార్థ సేవలను కొనియాడారు. దేశ అభివృద్ధిలో **NCC** అంతర్గత భాగమని అన్నారు. ఇప్పటివరకు 30 వేల కంటే ఎక్కువ మంది **NCC** క్యాడేట్లు అనుబంధ ఆర్మీ శిక్షణను తీసుకున్నారని అన్నారు. 2024లో **NCC** ఎంట్రీ స్కీమ్ ద్వారా 100 మంది బాలురు 10 మంది బాలికలు ఆర్మీ ప్రీ కమిషన్ శిక్షణను పొందారని, 8 వేల 8వందల కంటే ఎక్కువ మంది క్యాడెట్లు అగ్ని వీరులుగా చేరారని అన్నారు. భవిష్యత్తులో **NCC** క్యాడెట్లు భారత దేశ సాంస్కృతిక వారసత్వానికి సంరక్షకులుగా ఉంటారని ద్వివేది అభివర్ణించారు.

**NSD**

--------------------------------

**SWATI** **DP-I** **09.01.2024**